




విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వెంకటేశ్వరపురానికి చెందిన బాలుడు వెంకటేశ్వర్లు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో యాచక వృత్తి ద్వారా జీవనం సాగిస్తున్నాడు. వి.ఆర్ పాఠశాలలో అతనికి విద్యావకాశం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. విద్యార్థిగా వెంకటేశ్వర్లు కు అవసరమైన బ్యాగ్, పుస్తకాలు ఇతర సామగ్రిని కమిషనర్ స్వయంగా అందజేశారు. వెంకటేశ్వర్లు, అతని మిత్రుడు పెంచలయ్యతో కలిసి వికార్ విద్యా సంస్థల ప్రాంగణంలో విద్యార్థులుగా తమను కలుసుకొని వి.ఆర్ పాఠశాలలో విద్యార్థులుగా తమను చేర్చుకోమని ప్రాధేయపడ్డారని కమిషనర్ గుర్తు చేశారు. మంత్రి నారాయణ సూచనల మేరకు వి.ఆర్ పాఠశాలలో ప్రవేశం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.



రొట్టెల పండుగ ప్రారంభం


స్వర్ణాల తీరంలో ఘనంగా ప్రారంభమైన రొట్టెల పండుగకు పోటెత్తిన యాత్రికులు

- వెల్లువిరిసిన మతసామరస్యం
- నేడు గంధమహోత్సవం
- భారీగా తరలివచ్చిన యాత్రికులు
- భారీ బందోబస్తు ఏర్పాట్లు
- నేడు నారా లోకేష్ రాక

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

ప్రపంచ వ్యాప్తితంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన నెల్లూరు రొట్టెల పండుగ ఆదివారం ఘనంగా ప్రారంభమైయింది..హిందూ, ముస్లిం, క్రిస్టియన్.. మత భేదాలు లేవు.. కుల పట్టింపులు లేవు.. అందరూ ఒక్కటే నెల్లూరు స్వర్ణాల చెరువులో సందడి చేశారు. దేశ విదేశాల నుంచి భారీగా తరలివచ్చిన యాత్రికులతో బారా షహీద్ దర్గా కిక్కిరిసిపోయింది. చదువు, ఉద్యోగం, ఆరోగ్యం, గృహం, వివాహం, విదేశీయానం, ఇలా అనేక రకాల రొట్టెలను వదిలారు. దుబాయ్, ఆఫ్ఘనిస్తాన్ తోపాటు కర్నాటక, తమిళనాడు, ఏపీ, తెలంగాణా తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున యాత్రికులు తరలివచ్చారు. కులం...మతం... ప్రాంతం...తేడాలు లేకుండా తామంతా ఒక్కటే అనేలా నెల్లూరు బారా షహీద్ దర్గాలో రొట్టెల పండుగ ప్రారంభమైయింది.

ప్రతి ఏడాది ముహర్రం సమయంలో ఈ పండుగు ప్రారంభం అవుతుంది. ఈ పండుగను 2016లో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గర్తించింది. ఐదు రోజుల పాటు జరిగే పండుగకు జిల్లా అధికార యంత్రాంగం పక్కాగా ఏర్పాట్లు చేశారు. లక్షల్లో వస్తే యాత్రికుల కోసం ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. హిందు, ముస్లిం బాయ్ బాయ్ అనేలా ఈ పండుగ సాగడం ప్రత్యేకం. ముస్లిం పండుగని చెప్పినా అదే స్థాయిలో తరవ కులాలు, మతాలు యాత్రికులు ఇక్కడకు రావడం ప్రత్యేకంగా చెప్పవచ్చు. కలెక్టర్ ఓ. ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ ఓ. నందన్ ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పరిశీలించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మంచినీరు, మరుగుదొడ్లు, వసతి, ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులతో స్వర్ణాల చెరువు కళకళలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు రొట్టెలు మార్చుకున్నారు. ఎస్పీ సౌజన్య, డిఎస్పీ సింధుప్రియ బందోబస్తును పరిశీలించారు. దర్గా, స్వర్ణాల చెరువు నిఘా నిడలో ఉంది. ప్రత్యేక డోన్లు సహకారంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. నేడు గంధం కావడంతో పెద్ద ఎత్తున యాత్రికలు తరలిరానున్నారు. రొట్టెల పండులో పాల్గొనేందుకు మంత్రి నారా లోకేష్ నెల్లూరు వచ్చారు. నేడు సాయంత్రం ఆయన దర్గాను సందర్శించి, స్వర్ణాల చెరువులో రొట్టెలను పట్టుకుంటారు. లోకేష్ పర్యటన ఏర్పాట్లు చేశారు... 6వ తేదీ సందల్ మాల్, 7న గంధ మహోత్సవం.. 8న రొట్టెల పండుగ, 9న తహలీల్ ఫాతేహా, 10న ముగింపు వేడుకలతో రొట్టెల పండగ ముగియనుంది. రొట్టెల పండుకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎస్పీ కృష్ణ తేజ, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్నారు.


రొట్టెలు మార్చుకుంటున్న యాత్రికులు

కార్పొరేట్ల కోసమే భూసేకరణ


కరేడులో గ్రామస్తులతో మాట్లాడుతున్న న్యాయవాదులు

కరేడు ప్రజలకు అండగా ఉంటాం.. 'ఐలు' జాతీయ అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి విలేకరి- ఉలవపాడు

కార్పొరేట్ శక్తులకు కట్టబెడ్డడానికే కరేడు గ్రామంలో బలవంతపు భూసేకరణ చేస్తున్నారని, పరిశ్రమల కోసం కాదని, ఐలు జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్రప్రసాద్ అన్నారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా కరేడు గ్రామంలో జరుగుతున్న పోరాటానికి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, పౌర హక్కుల సంఘం, సుమారు 20 మంది హైకోర్టు అడ్వకేట్లు విజయవాడ, నెల్లూరు ఒంగోలు లాయర్ల బందం, ఆదివారం నాడు కరేడు గ్రామాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా కరేడు గ్రామంలో జరిగిన బహిరంగ సభకు, సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జివి కుమార్ అధ్యక్షత వహించారు. సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కరేడు పోరాటానికి అండగా ఉంటామన్నారు. తాను అనేక ప్రాంతాల్లో పర్యటించానని, ఒక కేరళ , ఒక కోనసీమలా , ఇక్కడ వాతావరణం ఉందని అన్నారు. ఒకపక్క సముద్రం, పక్క పచ్చని పంట పొలాలు, ఒకపక్క ఆకు కూరలు, కూరగాయలు దిగుమతి చేస్తూ ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో కరేడు ప్రాంతం ఉందని ఆయన కొనియాడారు. ఇలాంటి పచ్చని పంట భూములను, ఇండోసోల్ కంపెనీకి కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. మీరు చేసే పోరాటానికి తమ లాయర్ల సంఘం అండగా ఉంటుందన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్ , మాట్లాడుతూ, కరేడు ప్రజలు చేసే పోరాటానికి, సిపిఎం మద్దతు తెలియజేస్తుంది.. ఈ పోరాటంలో ముందుండి నడిపించి ఇండోసోల్ కంపెనీ వెనక్కి వెళ్లే వరకు, ఉద్యమాన్ని ఉధతం చేస్తుందని ఆయన అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా, నిర్బంధాలు ఎదురైనా, అరెస్టులు కేసులు పెట్టిన సిపిఎం వెనకడుగు వేయదని తెలిపారు. ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ మాధవరావు మాట్లాడుతూ కరేడు ప్రజలు చేస్తున్న పోరాటం చాలా న్యాయమైందన్నారు. ఐక్యమత్యంతో పోరాడి ఇండోసోల్ కంపెనీని ఈ గ్రామం నుండి తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఎపి సి ఎల్ సి నాయకులు, క్రాంతి చైతన్య , చిలక చంద్రశేఖర్, బ్రహ్మం మాట్లాడుతూ కరేడు ప్రజల పోరాటానికి తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ సభలో సిపిఎం నాయకులు, జి వెంకటేశ్వర్లు, అప్ నాయకులు నేతి మహేశ్వర రావు, సిపిఐ నాయకులు బి సురేష్, సామాజికవేత్త డాక్టర్ కే వసుంధర, ప్రముఖ అడ్వకేట్ శ్రీదేవి, తదితరులు మాట్లాడారు. ముందుగా గ్రామ నాయకులు లింగ బతిని మధు రెడ్డి, రమణ రెడ్డి, అజిత్ రెడ్డి, మాలకొండ రెడ్డి, గ్రామ నైసర్గిక స్వరూపాన్ని, భౌగోళిక స్థితిగతులను, మూడు పంటల పండే తీరును బందానికి వివరించారు.తాము ఎంతటి పోరాటాల కైనా, అలాంటి త్యాగాల కైనా సిద్ధపడి పోరాటం చేస్తామని, తమ పోరాటాలకు లాయర్ల యూనియన్ అండగా ఉండాలని కోరారు.

కరేడు భూ సేకరణపై న్యాయపోరాటం చేస్తాం..

నిర్వాసిత గ్రామాల్లో లాయర్లు పర్యటన

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా, ఈ కాలంలో భూమి మాదే ఊరు మాదే అని కరేడు రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, గిరిజనులు మహిళలు చేస్తున్న ప్రజా పోరాటానికి, అండగా వారితో కలిసి న్యాయపోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నామని, అందుకోసమే మీ గ్రామాల్లో పర్యటిస్తున్నామని ఆల్ ఇండియా లాయర్ యూనియన్ (ఐలూ) అఖిల భారత అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ అన్నారు. గత కొంతకాలంగా ఇండోసోల్ కు వ్యతిరేకంగా మీరు చేస్తున్న ప్రజా పోరాటం మొత్తం సమాజం చూస్తుందన్నారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో విశాలంగా బీడు భూములు ఉంటే అలాంటి వాటిని వదిలి, ఇంతటి పచ్చని పంటపొలాలను ఇండోసోల్ కోసం తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గతంలో జగన్ ప్రభుత్వం ఇండోసోల్ కి భూసేకరణ చేస్తుంటే, ఇండోసోల్ జగన్ బినామీ సంస్థ అని అన్న కూటమి పార్టీలు, ఇప్పుడు ఇండోసోల్ సంస్థ ను భుజాన వేసుకొని మోస్తున్నారని, ఎందుకు అని ప్రశ్నించారు. దీని వెనక ఆంతర్యం కరేడు పచ్చని పొలాలలో అపారమైన ఖనిజ సంపద ఉందని, అందుకోసమే కరేడు ను ఇండోసోల్ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఎంపిక చేసిందిన్నారు. ఈరోజు ఉదయం నుండి భూ సేకరణ , నిర్వాసిత ప్రాంతాలలో 21 మంది హైకోర్టు అడ్వకేట్లు, పౌర హక్కుల సంఘం, ఏపీ సి ఎల్ సి నాయకులు సుంకర రాజేంద్ర ప్రసాద్ తో కలిసి ముందుగా కరేడు రామకృష్ణాపురం గిరిజనులు పొన్నం రామలక్ష్మమ్మ, జగన్నాథం శేషమ్మ, కత్తి సుజాత మా కాలనీ పోరాటాలతో ఏర్పడిందని, పోరాడి నిలబెట్టుకుంటాం కానీ, ఎక్కడినుండి వెళ్లేది లేదని తెలిపారు. వీరిని ఉద్దేశించి ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు మాట్లాడుతూ . మీరు గత నెల 29వ తేదీన చేసిన జాతీయ రహదారి దిగ్బంధనం, ఈనెల 4న గ్రామసభలో మీరు ప్రదర్శించిన పోరాట పటిమ దీనినే కొనసాగిం చాలని సూచించారు. అనంతరం అలగాయపాలెం, బట్టి సోమయ్యపాలెం, టెంకాయ చెట్లపాలెం, చిన్న పల్లెపాలెం, పెద్దపల్లి పాలెం తదితర చోట్ల మత్స్యకారులతో, నర్సరీలలో పనిచేస్తున్న మహిళలతో కలిసి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసు కున్నారు. నర్సరీ మ హిళలు మాట్లాడుతూ కరేడు నర్సరీ లోనే ప్రకాశం జిల్లా కంతా సరుగుడు, జామాయిల్ నారు సరఫరా చేస్తామని, ఇక్కడ పండించిన కూరగాయలనే రెండు జిల్లాలకు సరఫరా చేస్తామన్నారు. మత్స్యకారులు మాట్లాడుతూ తాము చావనైనా చస్తాం గానీ.. మరో ప్రాంతానికి వెళ్లేది లేదని తేల్చి చెప్పారు. ఊరు ఖాళీ చేయం.. భూములు ఇచ్చేది లేదని చెప్పారు. మీరు పోరాడండి. మీకు అవసరమైన న్యాయ సహాయం చేస్తామని హామీనిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్, కందుకూరు నియోజకవర్గ నాయకులు జి వెంకటేశ్వర్లు, ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవి బి కుమార్, నాయకులు పొట్లూరి.రవి, గ్రామ నాయకులు అజిత్ రెడ్డి, మాలకొండ రెడ్డి, జయరామిరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.


పంట పొలాలను పరిశీలిస్తున్న న్యాయవాదులు

టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి వలేటివారిపాలెం : రేబిస్ వ్యాధి చాలా ప్రమాదకరమని, ఆవ్యాధి పెంపుడు కుక్కలతో పాటు మనుషులకు సంక్రమిస్తుందని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చెన్నకేశవులు తెలిపారు. వలేటివారిపాలెం ఏరియా పశు వైద్యశాలలో ఆదివారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధికి టీకాలు వేయించారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ రేబిస్ వ్యాధి పట్ల పెంపుడు కుక్కల యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఏడాదికి ఒకసారి టీకా వేయించినట్లయితే ఆ వ్యాధి భారిన కుక్కలు పడవని సూచించారు. డాక్టర్ వాసంతి లైవ్ స్టాక్ అసిస్టెంట్ శ్రీలత వైద్య సిబ్బంది కిరణ్ రమేష్ శ్రీమాన్ వెంకటేశ్వర్లు అభి శరత్ వినోద్ కొండారెడ్డి పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర కార్యవర్గంలో ఆరుగురు జిల్లా వాసులకు చోటు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ కార్యవర్గంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచి ఆరుగురికి రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శులుగా చోటు కల్పించారు. ఈ మేరకు ఆదివారం వైసిపి జిల్లా కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. చోటు దక్కించుకున్న వారిలో కొణిదల ముని వెంకట సుధీర్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి కే బాలకష్ణారెడ్డి (సిటీ), వేమిరెడ్డి హంస కుమార్ రెడ్డి (రూరల్), దాసరి భాస్కర్ గౌడ్ (సర్వేపల్లి), వెలిచెర్ల దానకోటేశ్వరరావు (ఇందుకూరు) లు ఉన్నారు. వారిని పార్టీ నేతలు సన్మానించారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

నెల్లూరు అర్బన్ : మూలపేటలోని ధర్మరాజు స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎంఎల్సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ నిర్వహకులు మంగళ వాయిద్యాలతో పర్వతరెడ్డికి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్ ధర్మరాజు ఆలయ మాజీ చైర్మన్ శ్రీ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాచకుల పిల్లలు బడిబాట పట్టాలి

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : యాచకులుగా జీవిస్తున్న గిరిజన చిన్నారులను గుర్తించి.. వారిని పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో బడికి వెళ్లకుండా తల్లిదండ్రులతో యాచక వత్తిని కొనసాగిస్తున్న వారిని గుర్తించాలని సచివాలయ సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

గుడ్లూరు రూరల్ : మండలంలోని తెట్టు నేషనల్ హైవే పై శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. వివరాల మేరకు ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, మూలలంక గ్రామం నుంచి చెన్నై వెళుతున్న బొలెరో వాహనం తెట్టు ఫ్లైఓవర్‌పై ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా సిగ్నల్ వెయ్యకుండా సడన్ బ్రేక్ వేయడంతో బొలెరో వాహనం డ్రైవరు దాన్ని తప్పించ బోయి లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టాడు. దీంతో బొలెరో వాహన డ్రైవర్ సాయిబాబు, క్లీనర్ నాగరాజు అనే ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. వారి మతదేహాలను కందుకూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం గుడ్లూరు ఎస్ఐ వై వెంకట్రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -నెల్లూరు : వేదాయపాళెం పిఎస్ పరిధిలో చోరీ కేసులో చాలు గణపతి అలియాస్ మూడు పూర్తి గణపతి అను నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం పిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి అరెస్టు కు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. గత నెల 28వ తేదీన వెంగళరావు నగర్ ఏ బ్లాక్ లోని బోయిన వెంకటేశ్వర్లు నివాసములో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తు లు ఇంట్లోకి ప్రవేశించి బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఎస్పీ జి. కష్ణ కాంత్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య,నగర డిఎస్పి పి సింధు ప్రియా సూచనలతో వేదయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేశామన్నారు. 30 గ్రాములు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు మీడియాకు తెలిపారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 9వ తేదిన నిర్వహించతలపెట్టి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ రంగంలోని పలు విభాగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని భ.ని.కా (సిఐటియు)రూరల్ కమిటీ పిలుపు నిచ్చింది. ఆదివారం వేదాయపాళెం సెంటర్ నుంచి నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి విగ్రహం సెంటర్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కే పెంచల నరసయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాలు కోసం, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. కార్మిక వర్గానికి నష్టం కలిగించే ఈ కోడ్స్‌ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనంగా రూ. 26 వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే చాన్ బాషా, అల్లాడి గోపాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రంగయ్య, ఎస్కే ఖలీల్, నజీర్, మాల కొండయ్య, సుధాకర్, కోటేశ్వరరావు, ఎస్.కె షంషాద్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

10న పేరెంట్ -టీచర్ సమావేశం

నెల్లూరు : ఈనెల 10న మెగా పేరెంట్ -టీచర్ మీటింగ్ ను నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లడారు. మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ను పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఘనంగా 'భ.ని.కా' రూరల్ కమిటీ మహాసభ


మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును ప్రభుత్వం పటిష్టపరచాలని, పెండింగ్‌లో ఉన్న క్లైయిలను వెంటనే మంజూరు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) రూరల్ కమిటీ 4వ మహాసభ డిమాండ్ చేసింది. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) రూరల్ కమిటీ 4 మహాసభ ఎస్.కె నజీర్ అధ్యక్షతన వేదాయపాళెంలోని మన్సూర్ భవన్‌లో నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పటిష్టం చేసి, పెండింగ్ లో ఉన్న క్లైములను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ హక్కుల కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాటాల కు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.

27 మందితో నూతన కమిటీ ఎన్నిక

భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ రూరల్ మహాసభలో చివరగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా కొండా ప్రసాద్, అధ్యక్ష కార్యదర్శులుగా వై రంగయ్య, ఎస్కే ఖలీల్ లను ఎన్నుకున్నారు. ఆఫీస్ బేరర్స్ గా పి చెంచురత్నం ఎస్కే నజీర్ టీ కుమార్ కే కష్ణమూర్తి ఎస్ కిష్టయ్య ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే చాంద్ బాషా, నగర కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కె పెంచల నరసయ్య, సిఐటి నాయకులు సుధాకర్, సురేష్, ఖాజావలి, లవన్, పెంచలయ్య, ఎస్కే శంషాద్, కోటేశ్వరరావు, మాల కొండయ్య, వెంకట్రావు పాల్గొన్నారు .


అధ్యక్ష, కార్యదర్శులు వై రంగయ్య, ఎస్కె ఖలీల్

అమర వీరుల ఆశయ సాధనకు కృషి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కారంలో అలుపెరుగని పోరాటం చేసి కిరాయి గుండాల చేతిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు 'గోను చలపతి, మేకల చెంచయ్య, అన్నపరెడ్డి వెంకటేశ్వర్లు' ఆశయ సాధనకు స్థానిక కమిటి, ప్రజాసంఘాల సభ్యులు పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం ఉమ్మారెడ్డిగుంట ప్రాంతంలో ఇటీవల నూతనంగా నిర్మించిన 'గోను చలపతి, మేకల చెంచయ్య, అన్నపరెడ్డి వెంకటేశ్వర్లు' స్మారక భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెందిన గోను చలపతి, మేకల చెంచయ్యలు స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడమే కాకుండా అక్షరాస్యత ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమంలో వారి చూపిన పోరాట పటిమ యనలేనిదన్నారు. అదే విధంగా అన్నపరెడ్డి వెంకటేశ్వర్లు స్థానికంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో కీలక భూమికను పోషించారన్నారు. అటువంటి వారి ఆశయ సాధనకు ఈ కార్యాలయం కేంద్ర బిందువు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యవర్గ సభ్యులు కె.పెంచలనరసయ్య, కట్టా సతీష్, పి.సూర్యనారాయణ, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాసులు, 20వ డివిజన్ కార్యదర్శి నల్లగొండ్ల రమణయ్య, 21వ డివిజన్ శాఖ కార్యదర్శులు ఏ.శ్రీనివాసులు, సిహెచ్ రత్నం, పార్టీ సభ్యులు, డిమార్టు ఆటో స్టాండ్ కార్మికులు, పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

కొనసాగుతున్న 'ఇంటింటికి టిడిపి'

పజాశక్తి-కందుకూరు : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామ, వార్డులలో సూపర్ పాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో, వార్డులలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్రంలో, కందుకూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను ,కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పనులను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట, గ్రామ వార్డు అధ్యక్షులు ఉన్నారు.

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని వలేటివారిపాలెం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మరియు అంకబు లాపురం పార్టీ నాయకులు పేర్కొన్నారుఆదివారం టిడిపి నాయకులు అంకబు లాపురం గ్రామ, లో సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.మండల పార్టీ అధ్యక్షులుమాదాల లక్ష్మీనరసింహం సీనియర్ అడ్వకేట్ ప్రగడ శ్రీనివాసులు బక్కమంతల మాల్యాద్రి ప్రగడమోహన్ ప్రగడ బలరాం చెంచు శీను పంది లక్ష్మీనారాయణ ఉన్నారు.


వలేటివారిపాలెంలో..

'ప్రకాశం' ప్రొఫెసర్‌కు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఐ. రామ కోటేశ్వరరావు నాపటెల్ బీలివర్స అవార్డును అందుకున్నారు. ఇది భారత ప్రభుత్వం మానవ వనరుల అభివద్ధి శాఖ ఆధ్వర్యంలోని నాపటల్ స్వయం సంస్థ అందజేసే ప్రతిష్టాత్మక పురస్కారం. ఆయన ఈ ప్రశంస పత్రాన్ని ఐఐటి మద్రాస్ వేదికగా స్వీకరించారు.రామ కోటేశ్వరరావు వరుసగా నాలుగు ఆన్‌లైన్ టెక్నికల్ కోర్సులు అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్క్స్, డేటా మైనింగ్, సాఫ్ట్ కంప్యూటింగ్ పరిచయం, క్లౌడ్ కంప్యూటింగ్ విజయవంతంగా పూర్తి చేశారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ,"ఇలాంటి పురస్కారాలు అధ్యాపకుల నైపుణ్యాలను వెలికితీయడమే కాక, విద్యా ప్రమా ణాలను దేశవ్యాప్తంగా చాటిచెప్పే అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. .ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ అధ్యాపకుల సాధనలు విద్యార్థులకు ప్రేరణగా మారతాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు మాట్లాడుతూ ఇది వ్యక్తిగత గౌరవమే కాక కళాశాల ఖ్యాతిని దేశస్థాయిలో వెలుగులోనికి తీసుకొచ్చే ఘనత ఇతర అధ్యాపకులకూ ఇది ఉత్తేజాన్ని కలిగిస్తుంది అని అన్నారు. కళాశాల టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది రామ కోటేశ్వరరావును అభినందించారు.



ఐఎఫ్‌సి ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి-కందుకూరు : శింగరాయకొండలో నివాసముండే సుల్తాన్ భాషకు నోటి క్యాన్సర్ రోగం సోకి గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అత్యవసర చికిత్స కోసం ఆర్థికపరమైన కారణంగా అదే ఊరికి చెందిన నాయబ్ ద్వారా, అతని భార్య గత ఐదేళ్లుగా కుల మతాలకతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కందుకూరు ఐఎఫ్సి ఫౌండేషన్ వారిని సంప్రదించింది.ఫౌండేషన్ దాతల నుండి సేకరించిన ఇరవై వేల రూపాయలను ఆర్థిక సహాయంగా ఆదివారం అందించారు. సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.



వైఎస్ఆర్ జయంతిని నిర్వహించాలి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఈనెల 8న మండల కేంద్రమైన లింగసముద్రం లోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరుగునున్న కార్యక్రమంలో మండలంలోని వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని మండల వైసీపీ అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు.

ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడమే కాకుండా, తోటి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఒక నిర్మాణాత్మకమైన సేవలందించి నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న చొప్పా రవీంద్రబాబు, ఏనుగు రమణారెడ్డి, యడవల్లి మల్లికార్జున, గునుపాటి శ్రీనివాసులరెడ్డి, ఏ.గిరిజల సేవలు ప్రశంసనీయమైనవని పలువురు పేర్కొన్నారు. ఆదివారంఏనుగు సుందరరామిరెడ్డి కల్యాణ మండపంలో ఏపిజిఈఏ ఉద్యోగ సంఘ నాయకులు ఉద్యోగ విరమణ సత్కార కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ తదతరులు పాల్గొని మాట్లాడారు.

పేద విద్యార్థులకు అధునాతన పాఠశాల

- శిథిలమైన స్కూల్‌కు పూర్వవైభవం - మంత్రి పి.నారాయణ ప్రత్యేక చొరవ - నేడు నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రారంభం

పేద విద్యార్థులకు కలలో కూడా ఊహించని అద్భుతం జరిగింది.. శిథిలమైన ఓ పాఠశాల మళ్లీ పురుడుపోసుకుంది.. పేద విద్యార్థులకు వీధిబడులు, మురికి, కనీస వసతులు లేకుండా ఇబ్బంది పడుతోన్న సమయంలో మంత్రి పి. నారాయణ తాను చదువుకున్న పాఠశాలను అత్యంత అధునాతనంగా తీర్చిదిద్దారు. ఆయనతోపాటు, అధికార యంత్రాంగం, కుటుంబ సభ్యులు కష్టపడి ఆ పాఠశాల రూపురేఖలే మార్చేశారు. నెల్లూరు జిల్లా చరిత్రలోనే ఇలాంటి ఒక పాఠశాల ఇప్పటి వరకు రాలేదు.. ఇక రాదు.. డిజిటల్ క్లాస్‌రూమ్స్, బెంచ్, ఆట స్థలాలు.. ఇలా ప్రతీదీ ఇక్కడ అధునాతనమే. రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న ఎన్‌సిసి కంపెనీ సిఎస్ఆర్ ఫండ్ అందించింది. ఆ నిధులతోపాటు, నారాయణ గ్రూపు కొంత నిదుల ఖర్చు చేసి ఈ పాఠశాలను తీర్చిదిద్దారు. అదే నగరంలోని విఆర్ పాఠశాల. నేడు ఆధునీకరించిన పాఠశాలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

విఆర్ పాఠశాల పునర్వైభవం సంతరించుకొని నేడు ప్రారంభానికి సిద్ధమైంది. దాదాపు వేయి మంది నిరుపేద విద్యార్థులు అడ్మిషన్లు పొంది తాము కలలో సైతం ఊహించని డిజిటల్ విద్యను నేర్వబోతున్నారు. ప్యానల్ బోర్డులు, ల్యాబ్ లు, సౌకర్యవంతమైన బెంచీలు, పుస్తకాలు, బ్యాగు, ఆరు జతల యూనిఫాం, వివిధ రకాల ఆట వస్తువులతో కూడిన విశాల ఆటస్థలం, ఉదయం, సాయంత్రం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, బడికి దగ్గరగా ఉన్న వారికి ఉచిత సైకిళ్లు దూరంగా ఉన్న వారికి ఉచిత బస్ సౌకర్యం ఇలాంటి ఆధునిక వసతులతో, అంతర్జాతీయ ప్రమాణాలతో పేదింటి చిన్నారులు గొప్ప గొప్ప చదువులు చదివే సువర్ణవకాశం కల్పించారు. సోమవారం మంత్రి లోకేష్ ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా విఆర్‌సి పాఠశాలను ఆధునీకరించామని నిరుపేద పిల్లలకు అడ్మిషన్లు కల్పించామని తెలిపారు. గత జూన్ మాసంలో పాఠశాల పరిస్థితి చూసి కలత చెందానని, తన కుమార్తెలు, ఎన్ సి సి గ్రూప్ సహకారంతో కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారన్నారు. ఈ స్ఫూర్తితోనే డి ఎస్ ఆర్ గ్రూపు సంస్థలు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నగరంలోని రెండు ఉన్నత పాఠశాలలను ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాబోవు సంవత్సరంలోపు నగరంలోని 14 ఉన్నత పాఠశాలలను విఆర్‌సి తరహాలోనే ఆధునీకరిస్తామని తెలిపారు. 1875లో వీఆర్ హై స్కూల్‌ను ప్రారంభించారన్నారు. తన విద్యాభ్యాసం ఇక్కడే జరిగిందని గుర్తు చేసుకున్నారు. 150 ఏళ్ల చరిత్ర ఉన్న విఆర్‌సిని వైసిపి మూసేసిందని మండిపడ్డారు. శిథిలావస్థకు చేరిన స్కూల్‌ను చూసి బాధపడ్డానన్నారు. పూర్వవైభవం కల్పించాలని అప్పుడే సంకల్పించానన్నారు. ఇందుకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ అనుమతి తీసుకొన్నానని తెలిపారు. ఎన్‌సిసి, నారాయణ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆధునీకరణ పనులు ప్రారంభించామని తెలపారు. తన కుమార్తె షరణి, ఎన్‌సిసి సిబ్బంది స్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని అభినందించారు. పేద పిల్లల కోసం డిజిటల్ విద్యను సిద్ధం చేశారన్నారు. ఈ క్రమంలో విఆర్ హై స్కూల్‌లో సీటు కోసం ఐదువేల మంది దరఖాస్తు చేశారని తెలిపారు. ఒకేరోజులో 1050 మంది నిరుపేద పిల్లలకు సీట్లు కేటాయించామ న్నారు. రవాణా కోసం పది బస్సులు ఏర్పాటు చేసామని తెలిపారు. అడగగానే అనుమతిచ్చి, సిబ్బందిని కేటాయించిన మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.


మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

నారా లోకేష్ రాక..

నెల్లూరు నగరంలోని రెండు రోజుల పర్యటన నిమిత్తం మంత్రి నారా లోకేష్ ఆదివారం రాత్రి నగరానికి చేరుకున్నారు. తిరుపతి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు వచ్చారు. స్థానిక అనిల్ గార్డెన్‌లో ప్రత్యేక వాహనంలో రాత్రి బసచేశారు. ఆయనకు జిల్లా మంత్రి పి. నారాయణ స్వాగతం పలికారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు ఆదునికీకరించిన విఆర్ పాఠశాలను ప్రారంభిస్తారు. అనంతరం స్థానిక అనిల్ గార్డెన్‌లో నెల్లూరు నగర టిడిపి నాయకులు, కార్యకర్తల మీటింగ్ జరుగుతుంది. అనంతరం విపిఆర్ నివాసానికి వెళ్లినున్నారు. అనంతరం బారా షాహీద్ రొట్టెల పండుగలో పాల్గొంటారు. సాయంత్రం రేణుగుంట వెళ్లి అక్కడ నుంచి విజయవాడ వెళ్లనున్నారు.


కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని పలు పంచాయతీలలోని కాలనీల్లో ప్రజలకు తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా పరిషత్ నిధుల ద్వారా 10 బోర్లు మంజూరు చేయించినట్లు జెడ్‌పిటిసి వైసిపి ఆత్మకూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. మండలం నల్లరెడ్డిపల్లి, కనుపూరుపల్లి గ్రామాల్లో జిల్లా పరిషత్ నిధుల ద్వారా మంజూరు అయిన బోర్ ఏర్పాటును ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో నీటి సమస్య గురించి జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మకు తెలియజేయడంతో 10 బోర్లు జెడ్‌పి నిధుల ద్వారా మంజూరు చేసినట్లు వివరించారు. మాజీ ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో మండలంలోని బొయ్యలచిరువెళ్ల, జంగాలపల్లి, మహిమలూరు, పమిడిపాడు, ఆరవీడు, నల్లరెడ్డిపల్లి, వాశిలి, బట్టేపాడు, అప్పారావుపాలెం, కనుపూరుపల్లి పంచాయతీలలో అవసరమైన ఈ ప్రాంతాల్లో ఈ బోర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతిఒక్కరూ జెడ్‌పి నిధుల ద్వారా ఏర్పాటు చేస్తున్న ఈ బోర్లను సద్వినియోగం చేసుకోవాలని, బోర్లను మంజూరు చేసిన జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మకు, ఏర్పాటుకు సూచించిన మాజీ ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు బొడ్డు సుహాసిని, సర్పంచుల దొడ్ల శ్రీదేవమ్మ, రాచగొర్ల అదిలక్ష్మమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుదర్శన్, పంచాయతీరాజ్ నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, పెంచల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దొడ్ల వెంకురెడ్డి, రాచగొర్ల శంకరయ్య, ఎర్రగుంట్ల పెంచలయ్య, చంద్ర ప్రసాద్, శీనయ్య, కనకాద్రి, పాణం పెంచలయ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని కాటంరెడ్డి వారి వీధిలో కావమ్మ కాంప్లెక్స్‌లో పెంకుటి ఇంటిలో బాడుగకు ఉండే పొన్నూరు మహాలక్ష్మమ్మకు ఆరోగ్యం బాగాలేక మెరుగైన వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సందర్భంగా ఆ విషయం తెలుసుకున్న 33వ వార్డు మాజీ కౌన్సిలర్ అమరావేదగిరి సుబ్బరాయుడు గుప్త ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కళ్యాణ మండపంలో రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తట్టవర్తి రమేష్ కూడా పొన్నూరు మహాలక్ష్మికి. తనవంతుగా రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం పొన్నూరు మహాలక్ష్మి వారికి చికిత్స కోసం రూ.40వేలు సమకూర్చారు. అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సహాయం అందజేసిన వారు బలసా ప్రసాద్, చలవాది రవికిరణ్, గాదంశెట్టి మధుసూదన్ రావు, మామిడి రామకృష్ణ, చీదెల కిషోర్ గుప్తా, నల్లూరు వెంకట రమేష్, పొన్నూరు శ్రీనివాసులు, పబ్బతి సత్యనారాయణ, ఓరుగంటి సురేష్, ఓరుగంటి రామకృష్ణ, ఓరిగంటి రవి, చవల సాయికృష్ణ, సాయి, పెండ్యాల వేమారావు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


మాట్లాడుతున్న బొమిరెడ్డి రవికుమార్‌రెడ్డి

ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులకు ప్రస్తుతం గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని ఆదుకునేలా చర్యలీ తీసుకోవాలని వైసిపి నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పంట వేసిన రైతులు కూడా ఈ కష్టాల నుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. గత పంట సీజన్‌లో ధాన్యం విక్రయాలు చేసిన రైతులకు 48 గంటల్లో వారి అకౌంట్‌లో జమ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతకాలమైనా కొన్ని ప్రాంతాల్లో నగదు జమ చేయలేదని రైతులు చెబుతున్నారని, వారి అకౌంట్లలో ధాన్యం విక్రయాల నగదు జమయ్యేలా చూడాలన్నారు. మామిడి రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని, ఇప్పటికే ధరలు లేక కాయలు పారబోసే పరిస్థితి ఉందన్నారు. వెంటనే మామిడి రైతులను ఆదుకోకపోతే పూర్తిస్థాయిలో నష్టపోతారని, కూటమి పాలకులు రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.


మాట్లాడుతున్న ముస్లిం మత పెద్దలు

'యౌమె ఆషురా' ముగింపు వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి

సమస్త జనుల కోసం ఇస్లాం మతాన్ని ప్రవక్త మహమ్మద్ ప్రపంచవ్యాప్తం చేస్తే, సంకుచిత భావాలు కలిగిన కొంతమంది ముస్లిం మతపెద్దలు ఇస్లాం పరిధిని 'పరిమితం' చేస్తూ సమాజంలో విద్వేషాలు పెంచుతున్నారని అఖిల భారత సూఫీ సజ్జాదా నషీన్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అహమద్ బాషా ఖాలీది విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ఖాదరియలో మొహర్రం పదవరోజు జరిగిన యౌమె ఆషురా ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇస్లాం మానవీయ విలువలను బోధిస్తోందని, అందుకు సాక్షిగా ప్రామాణిక గ్రంథమైన ఖురాం అవతరించిందని తెలిపారు. ముస్లిం యువతను ప్రలోభాలకు గురిచేసి వారిని తీవ్రవాదం వైపు మళ్లించవద్దని ఆయన మతపెద్దలను కోరారు. ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య విలువల కోసం ప్రవక్త మనమడు హజరత్ ఇమాం హుస్సేన్ అతని కుటుంబసభ్యులు కర్బలా మైదానంలో 14 శతాబ్దాల క్రితం ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగఫలితంగా ఇస్లాం అమరత్వం పొంది విశ్వవ్యాప్తమైందని ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురంకు చెందిన ముఫ్తి మహెబూబ్ రజా ఖాదరి సాహెబ్ ప్రవచించారు. ప్రతి యౌమె ఆషురా రోజున ముస్లింలు ఆ మహనీయుల త్యాగానికి స్మరించుకొంటూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పిస్తుంటారని వివరించారు. ఈ సందర్భంగా ఖురాన్ అయతులు చదివి, పాడి, చదివింపులు జరిపి ప్రసాదాలు పంచారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు రియాజ్, ఎంపిటిసి బిట్-2 ఎస్దానీ మస్తాని, ఖాదరియా అస్థాన ముఖ్యులు మిరాయిగిరి అహమద్, ఫరుద్దీన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో మంత్రి ఆనం పూజలు

ప్రజాశక్తి-సంగం : మండలంలోని కోలగట్ల గ్రామంలోని శ్రీ నాగవరపమ్మ తల్లి ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో ఆలయ నిర్వహకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆలయంలోని గణనాథుడికి పూజలు నిర్వహించి అనంతరం శ్రీ నాగవరపమ్మ తల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ విశిష్టత గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.


మెమొంటోను అందజేస్తున్న జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.బుజ్జయ్య

విద్యార్థులకు అవార్డులు అందజేత

ప్రజాశక్తి కోవూరు

కోవూరు పట్టణంలోని జెబిఆర్ గవర్నమెంట్ హైస్కూల్లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, జనవిజ్ఞాన వేదిక సంయుక్తంగా మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు హైస్కూల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రతిభ అవార్డుల పురస్కారం, మెమెంటో బహూకరించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ మండల అధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ వై.చెంచులక్ష్మి మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘం ప్రతిభ అవార్డులు పురస్కారం ఇవ్వడం చాలా మంచి కార్యక్రమం అని, ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థానాలు పొందాలని కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి.బుజ్జయ్య మాట్లాడుతూ నేడు విద్యారంగంలో అనేక మార్పులు వస్తున్నాయని ప్రభుత్వం సాంకేతికతను ఎక్కువగా వాడుతోందని అనగా ఐఎఫ్‌పి ప్యానల్స్ ద్వారా పాఠాలు బోధిస్తున్నారని వాటిని ప్రతి విద్యార్థి ఆకలింపు చేసుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్ సామాజిక స్పృహ కలిగిన సంఘాలు అని, ప్రతిఒక్కరూ ఉన్నత స్థానంలో కలిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు నాగిరెడ్డి, ఖాజావలీ, భారతి, భాస్కర రావు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జయప్రకాష్ సుబ్బారావు, శేషయ్య, వెంకయ్య, రహమతుల్లా, శ్రీశైల, శ్రీనివాసులు, మల్లికార్జున్ రావు, సుబ్రహ్మణ్యం, విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మొఘల్ నిస్సార్ అహ్మద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు, కార్మిక చట్టాల పునరుద్ధరణకై తలపెట్టిన అఖిల భారత కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులను పునరుద్ధరించాలని, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మద్దతు ధరకు ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కర్షక ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులు ఉద్యోగులు మేధావులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గయాజ్, సిపిఎం నాయకులు అస్లాం, దిలియాజ్, తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి

ప్రజాశక్తి-కావలి



భారత మాజీ ఉప ప్రధాని దళిత జనోద్ధారకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణం మెయిన్ రోడ్డులో ఉన్న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఎంఆర్‌పిఎస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట మహిళ నాయకురాలు విజయమ్మ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేశారు. పట్టణ నాయకులు సాల్మన్, అఖిల గుంట సామ్యూల్, మంద రమేష్, ముస్లిం మైనారిటీ మహిళ బీబ్ జాను, దావులూరి శేఖర్, రాపూరు మదన్, పాల్గొని నివాళులర్పించారు.

వైసిపి కార్యాలయంలో..

కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రామిరెడ్డి ఇంట్లో ఉన్న క్యాంపు కార్యాలయంలో ఘన నివాళులర్పించారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నాయకులు నివాళులర్పించారు.

పలుచోట్ల 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ప్రజాశక్తి-సంగం

మండలం కోలగట్ల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఏడాది పాటు చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలు తెలిపిన సమస్యలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలు తెలియజేసిన ప్రతీ సమస్యను సత్వరమే పరిష్కార మార్గం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు అవసరమైన నిధులు కావాలంటే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆనంతరం మంత్రి ఆనం మీడియా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌డిసిసిబి చైర్మన్ మెట్టుకూరు ధనుం జయ రెడ్డి, తాళ్లూరి గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులు రెడ్డి, కర్నాటి రవీంద్రారెడ్డి, గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, వెంగారెడ్డి పాలెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, కోటు కరుణాకర్ రెడ్డి, సంగం, అన్నారెడ్డిపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు, సూరా శ్రీనివాసులు రెడ్డి, పగడాల రఘురామయ్య, రాధారెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, శ్రీధర్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిపాడు, ఖాదర్‌పూర్ గ్రామాల్లో సపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ గంగాధర్ యాదవ్ మర్రిపాడు 24వ బూత్ కన్వీనర్ మాలేపాటి సుబ్బానాయుడు గడప గడపకు వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను, రానున్న, అమలు చేయబోతున్న పథకాలను కరపత్రాలను ప్రజలకు అందించి వివరించారు. కార్యక్రమంలో ఎంపిసి చైర్మన్ జనార్ధన్ నాయుడు, భీమవరం సొసైటీ మాజీ చైర్మన్ చిన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి, మాలపాటి వెంకటేశ్వర్లు, పుల్లయ్య నాయుడు, తోడేటి నరేష్, చెన్నకృష్ణారెడ్డి, అల్లంపాడు బూత్ కన్వీనర్ ఖాజా హుస్సేన్, నారాయణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : కూటమి ప్రభుత్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టివల్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో బోగోలు పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి చిలకపాటి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి గోచిపాతల సంజయ్, బూత్ కన్వీనర్ మర్లపాటి బాబు, కోకన్వీనర్ ఎండ్లూరి అనిల్, నాయకులు గోసాల శ్యాంసుందర్, ఎండ్లూరి ఫీలోమాన్ రాజ్, అద్దంకి జయనందం, గుంటగాని రాజకుమార్, వినోద్, వంశీ, చంటి, బాబీ, చిట్టి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : రాష్ట్రం ఆర్థికంగా అధోగతి పాలైనప్పటికీ తన మేదస్సుతో అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి సుపరిపాలనే తన అజెండాగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఉదయగిరి నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు, సిబిఆర్ చైర్మన్ పూనూరు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తన స్వగ్రామమైన అన్నవరం పంచాయతీలో ఆదివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించు కుని ఎంఎల్‌ఏ సురేష్ ఆదేశాల మేరకు గడపగడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు వేమిరెడ్డి మాలకొండ రెడ్డి, జ్యోతి వెంకటరావు, ఇనుకొల్లు శివకోటయ్య, కోయూనిట్ ఇన్చార్జ్ ఉడత నరేష్, టిడిపి నాయకులు ముచ్చాల మధుసూదన్ రెడ్డి, తిరుమల, గంధం ప్రమోద్, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.


సంగంలో సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి ఆనం

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని బసవాయపాలెం పంచాయతీలో ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం టిడిపి నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి జివిఎన్ శేఖర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సతీష్ రెడ్డి, భూలోకం విజయ్ కుమార్, దొరబాబు, మస్తానయ్య, సురేష్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పని చేస్తున్నారని టిడిపి మండల ఇన్‌ఛార్జి అడపాల శ్రీధర్ రెడ్డి తెలిపారు. ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు పార్లపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అడపాల జనార్దన్ రెడ్డి, ఉచ్చూరు సుదీప్ రెడ్డి, వేగురు చంద్రారెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, పూండ్ల ఏసోబు, వెంకట రమణయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రజల నుంచి వస్తున్న ఆదరణ స్పందన 2029 ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడతారని వైసిపి గల్లంతు కావడం తథ్యమని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


మాట్లాడుతున్న నాయకులు

కరేడులో భూ సేకరణను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు నగరం

ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో భూ సమీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పి.నరసింహారావు కోరారు. నగరంలోని ఓ సెంటర్‌లోని ఆ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండోసోల్ సోలార్ పరికరాల తయారీ కంపెనీకి గత వైసిపి ప్రభుత్వం, సుమారు 8500 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం భూ సమీకరణకు ఆదేశాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. కరేడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 14 పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే అధికారులు గ్రామసభలు నిర్వహించి, రైతుల అనుమతితో భూమిని సమీకరించుకోవాల్సి ఉందని తెలిపారు. ఆ విధంగా గ్రామసభలు నిర్వహించక పోవడం ప్రభుత్వ ఆంతర్యమేమిటి అని ప్రశ్నించారు. ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా వేలాది ఎకరాలను ప్రయివేటు వ్యాపారవేత్తలకు ధారాదత్తం చేయటం సరైన చర్య కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసమీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కేన్సర్ వైద్యశిబిరం

ప్రజాశక్తి-కావలి

నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రెడ్‌క్రాస్ ప్రాంగణంలో రొమ్ము, గర్భాశయ కేన్సర్‌పై అవగాహన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కావలి, పరిసరప్రాంత గ్రామాల మహిళలు 250 మంది రోగానిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. నెల్లూరు రెడ్‌క్రాస్ కేన్సర్ హాస్పిటల్ డాక్టర్ శ్రీలక్ష్మి, తన వైద్య బృందంతో వారికీ పరీక్షలు చేసి, సూచనలు సలహాలు అందజేశారు. ఒక్కో మహిళకు దాదాపు రూ.5వేలు విలువచేసే మెమోగ్రఫీ, సి.బి.ఇ. పాప్ స్మెయర్, బయోప్సీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేన్సర్ రావడానికి గల కారణాలు, తొలి దశలో వ్యాధిని ఎలా గుర్తించాలి.. సకాలంలో పరీక్షలు చేయడం వల్ల కలిగే లాభాలు గురించి డాక్టర్ శ్రీ లక్ష్మి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి రిబ్బన్ కత్తిరించి, శిబిరాన్ని ప్రారంభించారు. ఎంఎల్ఎ కుమార్తె డాక్టర్ వెన్నెల ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి శిబిరంలో పాల్గొన్న డాక్టర్లను ఘనంగా సన్మానించి, మెమొంటోలు అందజేశారు. కావలి ఐ.ఎం.ఎ. శాఖ 250 మంది మహిళల రొమ్ము, గర్భాశయ కేన్సర్ వ్యాధి నుండి కాపాడేందుకు సామాజిక బాధ్యతగా స్వీకరించి, ఇంత మెగా క్యాంపు నిర్వహించినందుకు డాక్టర్లను అభినందించారు. తన ప్రజలకు ఇంతటి సేవ చేస్తున్న కావలి ఐ.ఎం.ఎ. డాక్టర్లకు ఎలాంటి అవసరమొచ్చినా వారికీ అండగా ఉంటానని కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐ.ఎం.ఎ. సీనియర్ సభ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రెసిడెంట్ డాక్టర్ కె.సుబ్బారావు, సెక్రటరీ డాక్టర్ గోపిక్రిష్ణ, కోశాధికారి పి.శివప్రసాద్, క్యాంపు కన్వీనర్ డాక్టర్ నళిని పద్మ, ఐఎంఎ విమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషా, ఐఎంఎ పింక్ మిషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషారాణి, డాక్టర్ సీనియర్ సభ్యులు డాక్టర్ శ్రీరాం మనోహర్ బాబు, పలువురు గైనకాలజిస్ట్ డాక్టర్లు, రేడియోలజిస్ట్‌లు, నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది, రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, సిబ్బంది, పట్టణంలోని డాక్టర్లు, ప్రజలు పాల్గొని, శిబిరాన్ని జయప్రదం చేశారు.


వైద్యశిబిరం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

నరేష్ లెవెన్స్ ఘనవిజయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని నరసాపురం ఎంవిఆర్ఆర్ పాఠశాలలో మార్నింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో నరేష్ లెవెన్స్ టీంసభ్యులు ఘనవిజయం సాధించారు. గెలుపొందిన క్రీడాకారులకు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సీనియర్ జనసేన నాయకులు గుండాల మాధవరెడ్డి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ సురేష్ మాట్లాడుతూ ఆగస్టు 22వ తేదీ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలలో భాగంగా చిరంజీవి యువత అధ్యక్షులు గుండాల మాధవరెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడం సంతోషకర మన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగో లు మండల టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు అహమద్ భాషా ఆధ్వర్యంలో ఆయన మనవరాలు మైరా పుట్టినరోజు సందర్భంగా ఆదివారం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో భోజనాలు, పండ్లు స్వీట్లను బి.ఎం.ఆర్. యువసేన అధ్యక్షుడు సమీవుల్లా సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి మాట్లాడుతూ టిడిపి మైనార్టీ అధ్యక్షులు అహ్మద్ బాషా వారి కుటుంబ సభ్యులు ఆదరణ కేంద్రంలో పుట్టినరోజు జరుపుకోవడం వారి మంచి మనసుకు నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో మైరా తల్లితండ్రులు ఫిరోజ్ షన్ను, డబ్బేరు శ్రీధర్ రావు, అబ్దుల్, బిట్ర రమేష్, బిఎంఆర్ యువసేన నాయకులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-దగదర్తి : తొలి ఏకాదశి పర్వదినాన ఆదివారం దగదర్తిలోని శివాలయం భక్తులతో కళకళలాడింది. స్వామివారికి పాలాభిషేకం చేసి పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని తీర్థప్రసాదాలు సేకరించారు. కార్యక్రమానికి కలెక్టర్ స్థాయి అధికారి పూజలో పాల్గొన్నారు.

అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-విడవలూరు : విడవలూరు గ్రామదేవత అంకమ్మ తల్లికి తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం అమ్మవారికి అభిషేకాలు పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సమస్య మొదలై 11 సంవత్సరాల అయిందని అసోసియేషన్ పోరాటాల ఫలితంగా ఈ రాష్ట్రంలో రూ.10 వేల నుండి రూ.20 వేల లోపు కట్టిన రూ.10లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకి రూ.906కోట్లు ఇప్పించగలిగా మని చనిపోయిన కుటుంబాలకు 143 కుటుంబాల కు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇప్పిచ్చామని, అదేవిధంగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేత మేనిఫెస్టోలో పెట్టించగలిగామని ప్రభుత్వం ముందుకు వచ్చి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో ఉన్నత అధికారులతో కమిటీలను ఏర్పాటు చేసి అగ్రిగోల్డ్ ఆస్తుల వెరిఫికేషన్ మొదలు పెట్టినందుకు అదేవిధం గా స్పెషలు కోర్టు కూడా ఏర్పాటు చేస్తానని ముందుకు వచ్చేటట్టు చేస్తామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేసి వెరిఫికేషన్ చేస్తున్నందుకు గానూ స్పెషల్‌కోర్టు ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. అయితే కమిటీలతో కాలయాపన చేయొద్దని ఒక కాల పరిమితి లోపల ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఖచ్చితంగా మరల మరొక పోరాటానికి సిద్ధమవుతామని అందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా బాధితులతో సమావేశాలు ఏర్పడి చూసుకొని వాళ్ళందరినీ మోటివేట్ చేసుకుని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ముందుకు సాగుదాం అని తెలియజేశారు. మరొక ఉద్యమం అసోసియేషన్ ద్వారా చూపించే విధంగా ప్రభుత్వం చేయొద్దని త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. తప్పదు మరొక పోరాటం చేయాలంటే అసోసియేషన్ ఎక్కడా వెనకాడదని అన్నింటికీ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు చౌడయ్య, సురేష్, మునీరు, సుధాకర్, శివయ్య, కృష్ణమోహన్, అజయ్, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తిరుపతిరావు